


ఆకాశం మేఘావృతమై వుంది. భీకరమైన ఉరుములు మెరుపులు. వాటి వెనక చల్లని వర్షపు జల్లుకోసం ఎదురు చూస్తున్నాను.

"సార్. . ఎక్స్‌ప్రెస్ డెలివరీ ...."

సంతకం చేసి తీసుకున్నాను.

ఆ వుత్తరం రాజుకి నా కేరాఫ్ అడ్రస్ చూసి నిట్టూర్చాను.

'పాపం పిచ్చితల్లి' అనుకుంటూ కవరు చింపి, వుత్తరాన్ని బయటికి తీశాను.

అలవోకగా చదివాను.

సగం ప్రాణం లేచిపోయింది.

మళ్ళీ చదివితేనేగాని యదార్థాన్ని గ్రహించే శక్తి లేకపోయింది.

చేతులు వణుకుతున్నాయి.

"బాబూ........,

మొన్న నీవు పంపిన ఏభై రూపాయలు అందినై. నా పోషణకు యాభై రూపాయలైతే చాలవూ? పరాయి వూళ్ళో నువ్వక్కడ ఏం బాధపడుతుంటావో ఏమో! నాయనా, నాకు నానాటికీ నీరసం ఎక్కువవుతోంది ముసలితనం గదా? సత్తువ సన్నగిల్లుతోంది. నిన్ను చూడాలని వుంది. ఎన్నిసార్లు రమ్మని వ్రాసినా నువ్వు రావయ్యె. సెలవు దొరకదనో, అత్యవసరమైన ఆఫీసు పనిమీద మరో వూరువెళ్తున్నాననో, వ్రాస్తూ వుంటావు ఒకవేళ నేను హఠాత్తుగా వచ్చేస్తానేమోనని కదూ? అలా వ్రాసి ఎక్కువగా డబ్బు పంపిస్తుంటావు. ఇలా ఎంతకాలం నా కళ్ళు కప్పుతావు? నువు పంపిన డబ్బుతో నిన్ను చూసుకుని ఆనందించమంటున్నావా? నాకూ కళ్ళున్నాయి గనక, కన్నకొడుకును చూడాలన్న ఆపేక్ష వుంటుంది. నీకేం తెలియదు గనకనా? కన్నతల్లి మనస్సు నీకు అర్థంకాదు గనకనా? నీ సమాధానాలు విని విని నాకు విసుగు పుడుతోంది నిన్ను చూడాలనే తహతహ ఎక్కువవుతోంది. అందుకే ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి వచ్చేస్తున్నను. స్టేషనుకురా స్టేషన్లోనే నా కళ్ళకు విందు చెయ్ నాయనా ఇంక ఒక్కక్షణం కూడా నిన్ను చూడకుండా యిక్కడ వుండలేను. నిన్ను చూడకుండానే యీ జీవితం యిలా ముగిసిపోతుందేమోనని భయంకూడా కల్గుతోంది. అందుకే ఇంత తొందర పడుతున్నాను నేను వస్తున్నానని యీ వుత్తరంతో తెలుసుకుని, నా రాక మానుకునేందుకు అడ్డుగా ఎక్కువ డబ్బుతో టెలిగ్రాం మనియార్డరు పంపేవు గనుక. పిచ్చితండ్రీ, ఇంతవరకు డబ్బుతో కళ్ళను కప్పేశావు గాని, యీసారి కాళ్ళను కప్పేయలేవులే నిన్ను బాగా అర్థం చేసుకున్నే, వ్యవధి లేకుండా బయలుదేరి వస్తున్నాను పిచ్చి పిచ్చి పనులు చేయక నేను రావడం మాత్రం ఖాయం. నేను వచ్చే సమయానికి నువ్వక్కడ లేకపోతే, నిన్ను చూసేవరకు అన్నాహారాలు ముట్టేదిలేదు. అర్థమైందా? నాకు డబ్బుకాదు ముఖ్యం, నువ్వూ నీ సుఖమూను తెలిసిందా? నీ డబ్బు నాకు అక్కరనే లేదు. కళ్ళకు కనిపిస్తే అదే పదివేలు వచ్చేప్పుడు నీకు బాగా ఇష్టమైన సున్నుండలు తెస్తున్నా—

దీవెనలతో
నీ
అమ్మ"

మిన్ను విరిగి మీద పడినట్లయింది.

ఇప్పుడేం చేయాలి? ఏం చేయాలి?

ఉత్తరంలో ప్రతి అక్షరాన్ని గుర్తు చేసుకుంటూ

కర్తవ్యాన్ని ఆలోచిస్తున్నాను. ఉత్తరంలో రాజాకు పెంపుడు తల్లి ఇంతవరకు ఏదో లోపం కనిపించింది.

మళ్ళీ చదివాను.

తెలిసింది.

మున్నుండ రాజాకు యిష్టమైనది కాదు. అది నాకు చాలా యిష్టం.

రాజాకు జిలేబీ అంటే బాగా యిష్టం. ఇంటికి వెళ్ళినప్పుడల్లా వాళ్ళమ్మ అతని కోసం అది చేసి పెట్టేదట.

నాకు మున్నుండలు ప్రత్యేకంగా చేయించుకొచ్చి యిచ్చేవాడు.

రాజా యిష్టాయిష్టాలు తెలిసిన తల్లి యిలా ఎందుకు వ్రాసింది?

ఈ చిన్న విషయం గురించి తర్కించుకుని బుర్ర బద్దలు చేసుకోవడం యిష్టంలేదు.

కర్తవ్యాన్ని ఆలోచించాలి

రాబోయే విపత్తును ఎదుర్కొగల శక్తిని సంపాయించాలి.

తెరతొలగి నటకుడు ప్రేక్షకుల ముందు రాబోతున్నాడు ఈ నటకుడు సామాన్యుడు కాదు. జీవన్నాటక పాత్రధారుడు. జీవన్మరణ సమస్యలో చిక్కుకున్న ఆగంతకుడు.

గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఏం చేయాలో పాలుపోలేదు.

ఏం చేయాలి? ఏమిటి గత్యంతరం?

ప్రశ్నలు పరంపరగా సుడిగుండాల్లా నాచుట్టూ తిరుగుతున్నాయి. సమస్యలు పరిభ్రమిస్తున్నాయి. సమాధానించేందుకు పరిష్కరించేందుకు విధానం మాత్రం కన్పించడంలేదు.

ఇంతకాలం దాకా ఎంతో కష్టతరంగా రాజా కిచ్చిన మాట నిల్పుకోగల్గాను.

కాని ..... కాని.....

కొమ్మ, దానికి చుట్టబడిన లత వీటి రెంటికీ ఎంత సంబంధం వుందో రాజాకు నాకు అంత సాన్నిహిత్యం వుంది.

నేను రాజాకు మాటిచ్చాను. రాజా నా దగ్గర మంచి మాట తీసుకున్నాడు. నేను విస్మరించలేదు.

కాని నిజం దాగదు.

రాజా ఎప్పుడూ అంటూ వుండేవాడు.

'లత అర్ధాయుష్షులో నిష్క్రమిస్తుంది. కొమ్మ మిగుల్తుంది కొమ్మ, ఆశ్రయించిన లత ఆనవాళ్ళు తుడుచుకోదు' —అని.

అన్నమాట నిలబెట్టుకున్నాడు రాజా.

నేనూ నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నా.

ఈ రోజు యీ సందిగ్ధావస్థ ముంచేంత దాకా, ఇంకా ఆఖరి క్షణం దాకా రహస్యం నిగూఢంగా వుంచేందుకు శక్తినంతాధారపోసి ప్రయత్నిస్తున్నాను. ప్రయత్నిస్తాను

రాజా నన్ను వేరైనప్పటి నుంచి నేను నాతో లేను జీవితమే మారిపోయింది.

జీవితం ఇప్పుడు పట్టి 'చేట పెయ్యలా' వుంది.

భగవంతుడు పుట్టించాడు గనక, బ్రతికి నందాక బ్రతకాలి గనక, బ్రతుకుతున్నాను. కొంతకాలం బ్రతక్క తప్పదు మరి

రాజా తల్లికోసమైనా, ఆ మాతృమూర్తి ఆనందం కోసమైనా, రాజా కిచ్చిన మాట నిల్పుకునేందుకు స్థిరంగా వుండక తప్పదు.

నా గురించి నేను బ్రతకడం ఎప్పుడో మానేశాను.

నా కనుచూపుల్లో రాజా ఉండగా నేను నా కోసమే బ్రతికేవాణ్ణి. తర్వాత నేను నేనుగా లేనేలేను. విచిత్ర పరివర్తన!

రాజా చెప్పినట్టుగా పది పదిహేను రోజుల కొకసారి వుత్తరం వ్రాస్తున్నాను. నెలనెలా యాభై రూపాయలు పంపుతున్నాను. రాజా గుర్తుకు రాగా, బాధ భరించరానిది కాగా ఒక్కొసారి మరింత ఎక్కువగా. కూడా పంపిస్తున్నాను.

నిజమే డబ్బుతో ఆ తల్లి కళ్ళు కప్పుతున్నాను మహా ఘోరం!

తన కొడుకు ప్రజ్ఞావంతుడయ్యాడని, ముసలి తనంలో ఆదుకుని సుఖ సంతోషాన్ని కలుగజేస్తున్నాడని, పువ్వుల్లో పెట్టి పూజిస్తున్నాడని, ఎన్నో ఎన్నో ఊహించుకుంటూ వుంటుంది. ఆ తల్లి.

తనకూ ఓపిక సన్నగిల్లుతోందనీ, ఎప్పటికీ కొడుకు తనను చూసేందుకు రావడంలేదని, స్వయంగా వచ్చేస్తోంది.

ఇదే మంత సాహసికమైనది కాదు.

ఈమాత్రం మాతృప్రేమ ప్రతి తల్లికీ సర్వ సామాన్యంగా వుంటూనే వుంటుంది.

అనురాగాల మధ్య నేను నలిగిపోతున్నాను. కాదు, ధర్మాన్ని నెరవేరుస్తున్నాను.

కొడుకును చూద్దామని లక్ష కళ్ళతో ఎదురు చూసే ఆతల్లి ఆశ మోసపోయిందని తెలుసుకున్నప్పుడు..........

అమ్మో, యింకేమైనా వుందా?

ముందుకు వూహించలేకపోయాను.

జరగబోయే దాన్ని గురించి గ్రహించక తప్పదు!

వచ్చి రాగానే నా రాజా ఏడీ? నా బంగారు తండ్రి కనిపించడేం? అని అడిగితే ఏం చెప్పాలి?

రాజా చచ్చిపోయాడని, దారుణంగా చచ్చిపోయాడని నా నోటితో ఎలా చెప్పగల్గుతాను?

కొండంత ఆశ గంగలో కలిసిపోతే ఆతల్లి ఏమైపోంది?

నేను నాటక మాడుతున్నట్టు తెలిసిం తర్వాత క్షమిస్తుందా ఆతల్లి?

లేదు, ఎప్పటికీ క్షమించదు!

రాజా ఆదేశం పైనే, అతని కోరిక పైననే నేనిలా బలవంతాన అయిష్టంగా చేయవలసి వచ్చిందని ఆ తల్లిని ఎలా నమ్మించేది?

నేను 'మోసగాడు'గా మిగిలిపోతాను.

ఉత్తరాలు రాజా వ్రాస్తున్నట్టే వ్రాసి నమ్మించాను.

డబ్బు రాజా పంపుతున్నట్టే పంపి, మరింత ఎక్కువ పంపి కళ్ళు మూశాను.

ఆ తల్లికి అట్టే చదువు రాదు గనక, వ్రాతను గుర్తు పట్టేటంతటి పరిశీలనా జ్ఞానం లేదుగనక, అమాయకురాలు గనక వేషం వేశాను.

ఎదుట పడితే తర్వాత ఆమె కళ్ళు ఆమెను ఇక మోసంచేయలేవు.

నా మోసం మాత్రమే వెల్లడవుతుంది. నా వ్యక్తిత్వం బయట పడుతుంది.

ఆ తల్లి నన్ను అసహ్యించుకొంటుంది.

నాకు తెలుసు. ఏదో ఒకరోజు యిలాంటి దారుణ ఆశనిపాతానికి నేనుగురవుతానని.

నాగురించి నాకు భయంలేదు. నాగురించి భయపడే వాళ్ళు అంతకన్నాకు.

అన్నిటి కన్నా భయంకరమైంది....

రాజా పోయాడని, దారుణంగా చచ్చిపోయాడనే వార్త ఆమె చెవిన వేయడం.

ఈ వార్త విన్నతర్వాత ఆతల్లి గుండె పగిలి కూలి పోదూ . ?

అన్యధా శరణం నాస్తి భగవంతుడే యిక నాకి పథ దారి చూపించాలి.

భగవంతుడానన్ని విషమ పరీక్ష నుంచి కాపాడు తండ్రీ!

నాకు భగవంతుడి మీదనమ్మకం రాజాతో పాటే పోయింది.

అయినా పరీక్షిద్దా మనిపించింది.

మానవాతీతమైన కార్యం గనక భగవంతుడనే వాడుంటే నా మొరాలకించి తీరాలి.

నాస్తికుల్ని ఆస్తికులుగా మార్చే శక్తి భగవంతుడితో వుండే వుంటుంది. లేకపోతే అమూర్తి సార్థకత ఏముంటుంది గనక!

నేని నాటకం నుంచి నిష్క్రమించే ప్రక్రియను బోధించి మనశ్శాంతిని ప్రసాదించమని కోరుకున్నాను. ఈ కఠిన పరీక్షకు నిలబడలేను. అని మొర పెట్టుకున్నాను.

విన్నాడో లేదో!

చేతులో వున్న వుత్తరం మెలికలు తిరిగి పోతూ బుసలు కొడుతున్న పాములా కనిపించింది.

ఈ దినం ఎలా గడుస్తుందో?

'రేపు' తొందరగా వచ్చేస్తే ఎంత బావుండును?

నా పిచ్చిగానీ, 'రేపు' తొందరగా వచ్చినంత మాత్రాన ఈరోజు జరగాల్సింది జరక్క మానుతుందా?

స్టేషనుకు వెళ్ళాలి.

ఆమెను గుర్తించి విషయాన్ని వివరించాలి.

ఉధృతమైన సముద్ర కెరటాల తాకిడికి యీ చిన్న నావ తట్టుకోగల్గాలి.

ఆమె ఎలా వుంటుందో? గుర్తించేది ఎలా?

ఒక గ్రూపు ఫోటోలో రాజా తన తల్లిని చూపించిన జ్ఞాపకం. కాని అది చాల ఏళ్ళ క్రితంది.

గుర్తించలేనేమో!

అలా అయితే మరీ మంచిది.

రాజా బదులు నేను స్టేషనుకు వెళ్తాను? నన్ను రాజాగా ఆమె చూస్తుంది? విచిత్ర సన్నివేశం!

లేదు. నేనలా వెళ్ళలేను. నాకా ధైర్యం లేదు. పడాను.

చెప్తాను. ఆమెవరు, నేనెవరు? ఎందుకు వెళ్ళాలి? రాజా కోరిక పైనే నేనీ నాటకం ఆడుతున్నాను. ఇందులో నాకేమీ ప్రమేయంలేదు. సంబంధం లేదు. దీనికి కారణం స్వార్థమేమీ కాదు.

నాటకం యీ నాటితో ముగిసిపోవలసిందే.

నాటకాంతం విషాదాంతమై పోతుంది!

నామూలాన్న నాటకం విషాదాంతమా?

ఎలా సర్ది పుచ్చుకుందామన్నా అంతరాత్మఘోష నా పొరబాటు గ్రహిస్తే అలాగే తూనేవుంది.

రాజా కళ్ళ ముందు ప్రతిబింబించాడు.

మిత్ర ధర్మాన్ని ఏమరుస్తున్నావా అని అడుగుతున్నట్టనిపించింది

ప్రాణ స్నేహితుడు తల్లి నాకు తల్లికాకుండ

ఎలా ఉంటుంది? కాకపోతే నా కీ శ్రమంతా ఎందుకు ఆమె నాకూ తల్లే.

రాజా పోయాడని ఆమెకు తెలియదు పాపం.

అలా తెలియకుండానే యింతవరకు గడిపాను.

డబ్బు ఎక్కువగా పంపించడంతో ఏమీ అనుమానించలేదు గదా ఆతల్లి?

అలా ఎందుకౌతుంది?

తన కొడుకు కక్కడ క్షేమంగా ఉన్నాడనే ఆమె అనుకొంటూ వుంటుంది

ఎంతో ఉత్సాహంతో వస్తుంది.

నేను ఎదురవుతాను.

ఆమె కొయ్యబారిపోతుంది. విషయం విని ప్రాణాలు కూడా విడిచి పెట్టేస్తుందేమో!

అలా కూడా జరగొచ్చు.

అప్పుడు నేను హంతకుడ్ని!

భగవంతుడా చివరకు నాచేత ఎంతెంత ఘోరాలు చేయిస్తున్నావు? నే నెలా భరించగల్గుతాను? ఆమె వచ్చేముందే నా కెందుకు చావు ప్రసాదించవు? నన్ను ఈ సమస్యకు దూరంగా ఎందుకు తొలగించవు?

"బంయ్యే బంయ్యే." ఎదురుగా వస్తున్న లారీ హారను నన్ను మేల్కొల్పింది.

అజాగ్రత్తకు నన్ను నేను తిట్టుకుంటూ పరుగెత్తుకెళ్ళి ఫుట్‌పాత్‌మీద పడ్డాను

చేతులో ఉత్తరం, కవరు అలానేవుంది.

నా పరిస్థితికి నవ్వొచ్చింది సమయం కాకపోయినా నవ్వేశాను, నాలోనే.


టైం చూసుకున్నాను. ఇంకెంతో టైంలేదు.

వాచీలో తిరుగుతున్న ఎర్రని సెకండ్ల ముల్లు భయంకరంగా కంపిస్తోంది

వికటనృత్యం చేస్తున్నట్టనిపించింది.

గంటలముల్లు అలానే నిలిచిపోతే ఎంత బావుండును?

కాలం నిలిచిపోతే??




# మేఘం వర్షించింది

నేననుకున్నట్టల్లా అయ్యేట్టయితే నేను మానవుడ్నెలా అవుతాను?

అంతకంతకు విపరీతమైన ఆలోచనలు ఎక్కువవుతునాయి.

వేరుగా యింటికివెళ్ళి రాజా డైరీ తీసి గ్రూప్ ఫొటోలో రాజాతల్లిని గుర్తుపెట్టుకున్నాను

ఇంట్లో కూర్చో బుద్ధి పుట్టలేదు స్టేషను వైపు నడిచాను.

దార్లో, పార్కులో కూర్చుందామనిపించింది.

హఠాత్తుగా నా కళ్ళు ఒక దృశ్యాన్ని కేంద్రీకరించాయి.

రా... ధ. ???

అవునా కాదా అని మరింత నిశితంగా చూశాను.

అవును రాధే! ఏం సందేహంలేదు.

కూడా వో మగపురుగుంది.

అతనిముఖం స్పష్టంగా కనిపిస్తోంది అతను రాధ 'కట్టుకున్నవాడు' మాత్రంకాదు. మరి ఎవరై వుంటారు?

ఎంతో చనువుగా ఖుషీగా కబుర్లు చెబుతూ, మధ్య మధ్య విపరీతంగా నవ్వుతో, గాలిలో ఎగిరిపోతోంది రాధ.

ఎవరతను? ఎవరై వుంటారు?

చెంప చెళ్ళుమన్నట్టయింది. నే తప్పు చేయకుండా దెబ్బ తిన్న అంతగా బాధ పడేవాణ్ణికాదు.

ఇది గాయమీద కారం జల్లిన వ్యథ

రాధ చరిత్ర గుర్తు రాగానే రాజా నా కళ్ళెదుట దీనవదనంతో కనిపించాడు.

చెళ్ళుమన్న దెబ్బ తిన్నవాడిలానే మారిగాను.

ఆ బాధ నన్ను రెండేళ్ళముందుకు పడేట్టు ఒక త్రోపు తోసింది.

విశ్చేష్టుడనై నిలబడిపోయిన నా మనోపథంలో గత చరిత్ర సింహావలోకనమైంది.

అనుకోకుండా కళ్ళు అశ్రుపూరితాలైనాయి. రాజా నేనంటే ప్రాణమిస్తాడు. కాని నాకు ఇవ్వలేదు. అపవిత్రులకోసం ధారపోశాడు

వ్హ్ పోనియ్.

రాజా నాకేకాదు, నమ్మిన వాళ్ళెవరికైనా తన ప్రాణమిస్తాడు. సమయంవస్తే! అది అతని సుగుణాల్లో ఒకటి.

నాకు సామాన్యునికన్నా కొంచెం ఎక్కువ సుఖసౌఖ్య సంపదలుంటే, రజాకు సద్గుణ సంపన్నతవుంది.

అతనికి లేనిది నాకు నాలో లేనిది అతనికి.

చక్కటి కాంబినేషన్

రాజా అంటే నాకు ఎనలేని మమకారం, ఆప్యాయత అవును నే నొక్కోసారి అతన్ని లాలించి అనునయించాల్సి వచ్చేది.

పాలనురుగులాంటి మనసు కల్మషానికి ఏమాత్రం తావు కాందీను

మంచి మనిషి అన్నదానికి సరైన నిర్వచనం రాజా

నేనేకాదు, రాజా నెరిగున్న ఎవరైనా అలానే అంటారు.

రాజాలాంటి మిత్రుడు దొరకడం నాకు అప్పటిలో గర్వకారణమే ఇయింది.

—ఇది రాజాకు నాకూ వున్న సామీప్య సంబంధం.

* * *

ఆఫీసు పనిలో ఆ నెలకు నిర్దేశింపబడిన 'దేశాటనం' ముగించుకుని నగరనికి తిరిగి వచ్చాను. నగరం నా స్థిర నివాసమని చెప్పుకోడానికి వీలులేదు.

నా బహిర్ప్రాణం—రజా ఇక్కడే ఉన్నాడు. అతన్ని చూస్తేనేగాని మనశ్శాంతి వుండేదికాదు. ఎక్కడెక్కడ తిరుగుతున్నా రాజాకు కనిపించి వెళ్ళిపోవడం నాకో అలవాటు

వచ్చిరాగానే యథావిధిగా రాజాను చూద్దామని బయలు దేరాను తలుపు తాళం వేసివుంది. ఆది వారం స్కూలుకు సెలవేకదా ఎక్కడికిపోయి వుంటాడు?

కొంతసేపు అక్కడే తారట్లాడాను.

రాధతో ఏ సినిమాకైనా చెక్కేయలేదు గదా అనుకున్నాను

అంతలో ఎదురింటి కుర్రాడు కన్పించాడు.

నేను పిలవబోయేముందే, నేను రజాగది గుమ్మం దగ్గరుండడంచూచి నా దగ్గర కొచ్చాడు.

"మాష్టారు హాస్పిటల్లో ఉన్నారు" అని చెప్పి తుర్రుమన్నాడు.

తాళంకోసం వెదకాను.

ఎప్పటిలా ద్వారంమీద కంతలోనే ఉంది.

తల దిమ్మెక్కిపోయింది

తాళం యాంత్రికంగా కోటు జేబులోకి వెళ్ళిపోయివుంటుంది

హాస్పిటలుకు వెళ్ళాలి రాక్సీమీదవెళ్తే ఆలస్యమవుతుందని అడ్డదారిన పరుగెత్తుకెళ్ళాను.

అక్కడ డ్యూటీలోవున్న నర్సు నాకు తెలుసు. పలకరించింది రాజా 'కాట్' చూపించింది దగ్గరగా వెళ్ళాను.

ఆక్సిజను యిస్తున్నారు

(48 వ పేజీ చూడండి)

తిరిగింది తీసుకుని అప్పుడే డాక్టరు వచ్చాడు. ఇంజెక్షన్ ఇవ్వడం పూర్తిచేసి రిపోర్టు వ్రాస్తున్నాడు.

నన్ను గమనించి ఉండడు.

"డాక్టర్... నా రాజాకేమైంది?" గొంతు బొంగురుపోయింది.

వ్రాసుకుంటూనే నా వైపు చూశాడు డాక్టర్..

రాజాను చూశాను. దుఃఖం పొర్లుకొచ్చింది. కళ్ళల్లో నీళ్ళు నిండినయ్

"డాక్టర్ ..నా రాజాను బ్రతికించండి డాక్టర్" ఏడ్చేవుంటాను.

"మీరెవరు?" డాక్టరు ప్రశ్న.

ఏమని చెప్పను? ఎలా చెబితే నాకు రాజాకువున్న బాంధవ్యం డాక్టరుకు తెలుస్తుంది?

"రాజా నా ప్రాణం" అన్నాను.

డాక్టరు నవ్వాడు.

"చూడండి, ఈయన 'పాయిజన్' తీసుకున్నారు. మేము మానవప్రయత్నం మాత్రమే చేయగలం."

ఆ మాటల ప్రభావం నన్నేంచేసిందో డాక్టరుకు అనవసరం

వెళ్ళిపోయాడు.

నా కళ్ళు బైర్లుకమ్మినయ్ లోకమంతా చీకటిగా తోచింది.

కాస్సేపటికి పలకరించింది నర్సు.

"వాటర్ . .... ." అన్నాను.

తెచ్చిచ్చింది తాగి, కొంచెం తెప్పరిల్లాను.

"మీరు అట్టే బాధపడకండి ఈ కేసు పెద్ద డాక్టరుగారు స్వయంగా చూస్తున్నారు. అందుకు నమ్మకంగానేవుంది." అని వెళ్ళిపోయింది.

కళ్ళు తుడుచుకున్నాను.

రాజా స్పష్టంగా కనిపించాడు.

శరీరమంతా నల్లగా మారిపోయివుంది. శ్వాస మాత్రం ఆడుతున్నట్టే కనిపిస్తోంది. ఆక్సిజన్ కారణం కావచ్చు! అంతటి విశాలమైన కళ్ళు లోపలికి ఎలా వెళ్ళగల్గాయో? నల్ల గ్రుడ్డు శిలగా మాత్రమే కన్పిస్తూవుంది. ఎంతటి బాధనైనా నిగ్రహించుకుని చిరునవ్వు వెలిగిస్తూ కళకళలాడే ఆ ముఖం వెలవెలబోతోంది.

భయంకరంగా మారిపోయిన రాజా సజీవంగా ఉన్నట్లు నాకేమీ కనిపించలేదు.

నేను బ్రతికి ఉండగానే నా రాజాను అలాంటి స్థితిలో చూడాల్సివచ్చింది. ప్రారబ్ధం....!

ముఖాన్ని చేతుల్తో కప్పుకుని ఏడ్చాను.

ప్రశాంతతకు అంతరాయమనేమో—

"ఎక్స్క్యూజ్‌మి, మీరు వెళ్ళి రెస్ట్ తీసుకోండి" అంది నర్సు.

నాకూ అలానే అనిపించింది.

లేచాను.

"మీ బదులు నేనున్నానుగా. చూస్తూవుంటానులెండి" అంది.

ఆమెకేసి చూశాను. నవ్వింది.

నాకు నవ్వు రాలేదు.

మరోసారి రాజాను చూశాను.

తప్పే అడుగుల్ని సరి చేసుకుంటూ రోడ్డుమీద టాక్సీ ఎక్కి నేరుగా రాజా గదికి చేరాను తలుపు వేసి కుర్చీలో కూలబడి టేబుల్‌మీద తల వుంచి ఏడ్చాను.

ఏమిటి కారణం???

వితర్కించుకున్నాను.

# మేఘం వర్షించింది

(12వ పేజీ తరువాయి)

అకస్మాత్తుగా గుర్తొచ్చింది.

పెట్టంతా వెతికి రాజా డైరీ తీశాను. ఆఖరు పేజీ నన్ను ఆకర్షించింది

పరిశీలనగా చూడాల్సిం అవసరం లేకపోయింది.

అది నాకోసం వ్రాసిందే

ఒకే ఒక వాక్యం.

"శేషూ,

ప్రేమించడానికి పెళ్ళి చేసుకోడానికి చాలా వ్యత్యాసముందంటూ నన్ను విడిచి వెళ్ళిపోయింది రాధ"

"ఎక్కడికి?' అని గద్దించాను ఉద్రేకంతో

నా గద్దింపుకు ప్రతిధ్వనిమాత్రమే మిగిలింది.

ఆ వాక్యాన్ని మళ్ళీ చదివాను. రాధ అని చదువుతుండగా పళ్ళు బిగుసుకుపోయినై పటపట లాడించాను కాగితం కప్ప ఇంకా చేతుల్లోనేవుంది గట్టిగా బల్లకేసి మోదాను ఆకోపంలో.

మళ్ళీ చదివాను. ఆ మాటల వెనక రాజా కనిపించాడు అవే మాటలు రాజా తన నోటితో అన్నట్టయితే ఎలా అని వుండేవాడో కన్పించింది.

ఆ దృశ్యం నన్ను చలించివేసింది.

—రాజా కళ్ళల్లో నీళ్ళు నిండుగా పేరుకున్నయ్ శరీరమంతా చెమటపోసింది ముఖం వివర్ణమైంది. కంపించే పెదవుల్తో—"శేషూ, నన్ను విడిచి రాధ వెళ్ళిపోయింది" అంటున్నాడు. మళ్ళీ మళ్ళీ అంటున్నాడు.

చంటిపిల్లాడులా అంటున్నాడు.

"అమ్మా మిఠాయి కాకెత్తుకుపోయిందే" అన్నంత దైన్యంవుంది ఆ ముఖంలో. ఆదేవిధంగా ఏడుస్తున్నాడు.

గుండె నీరైపోయింది.

తల విదిలించాను. ఆ దృశ్యం అదృశ్యమైపోయింది.

ఇది నా వూహ.

నా వూహ యదార్థమైందే. రాజా యీమాటలు ప్రత్యక్షంగా నోటితో అంటే యిలానే అని వుండేవాడు.

సృష్టి పరంపరల్లోని మానవుడు పసివాని సమానమవుతాడు కాబోలు!

రాజా వట్టి బేల! తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అని గట్టిగా నమ్ముతాడు కష్టాలు కొనితెచ్చుకుంటాడు. తీయగా మాట్లాడితే చాలు యిట్టే నమ్మేస్తాడు.

నక్కలు రంగువేసుకుని రాజా చుట్టూ తిరుగుతూవుంటాయి. రంగువేసుకున్న నక్కలు నేనుండగా ఆ ఛాయలకురావు రాజాకు తెలియకుండా నక్కలరంగు కడిగేసి నిజరూపాన్ని వెల్లడించేవాడిని. చాలమంది నాకు శత్రువులైపోతున్నారు. పోనియ్.

రాధ విషయంలో నేనలా చేయలేకపోయాను. ఎందుకు అంటే అనేక కారణాలున్నాయి.

రాజా పైకి ప్రశాంతంగా కనిపించినా మనశ్శాంతి అనేది అంటే అంటనట్లుండేది. ఎప్పుడూ ఏదో చిన్న విషయాన్ని పట్టుకుని సతమతమవుతూ కూర్చుండేవాడు. అతన్ని మరల్చే బాధ్యత నామీద వుండేది.

అతనికి నేనుగా ఆనందాన్ని ఎలా చేకూర్చ కల్గలేదు? అని పరిశీలించి [illegible]

రాజాకు చెప్పాలంటే గిల్టు

కాని, రాధతో పరిచయమైనంతర్వాత ఆ అభిప్రాయంపోయింది

అతనితో ఎన్నో సార్లు [illegible] వుంది

[illegible] అయినా రాధ విషయంలో రాజాను మందలిద్దామనుకున్నాను

అయితే, రాధను సూటిగా అడిగిండి, అలా చేయడం అన్యాయంకాదా? మిత్రద్రోహమని ఆలోచించలేదా అనొచ్చు నా ఈ విషయం అప్పటివరకూ తోచలేదు తోచకపోవడానికి కూడా కారణాలున్నాయి

రాధ ఒకనాటి నా ప్రేమికురాలు! నా కసలు ఆడవాళ్ళమీదుండే అభిప్రాయంమే స్త్రీత్వం తప్పితే వాళ్ళల్లో మరేదీ నాకు కన్పించదు. ప్రేమ—పెళ్ళి లాంటివి నా దరిదాపులకిరావు అందిన వాళ్ళ ననుభవించి క్రొత్తను వెతుక్కోవడమే నా తత్వం. అదే అభిలాషతో కాలేజీలో రాధతో పరిచయం ఏర్పరచుకున్నాను. రాధకూడా నన్ను అంతకన్నా ఎక్కువ కోరలేదు.

కాలేజీ వెలగబెట్టినంతర్వాత ఉద్యోగాన్వేషిస్తున్నాను.

బాల్యమిత్రుడు రాజా కాలేజీలో నాతో చదవని కారణంగా ఈ రహస్యం అతనికి తెలిసేందుకు అవకాశం లేకపోయింది అతనికేకాదు ఈ రహస్యం రాధకు నాకు తప్ప మరెవ్వరికీ తెలియదు

రాజా, రాధ ఒకే స్కూల్లో పని చేస్తున్నట్లు విన్నాను.

నేను సంతోషించనూలేదు. విచారించనూలేదు.

కాని, రాధ రాజాను ప్రేమిస్తోందని విన్నప్పుడూ, ముఖ్యంగా రాజా రాధను ప్రేమిస్తున్నాడని తెలిసినప్పుడు, స్వయంగా చూసినప్పుడు ఎంతో ఆశ్చర్యం కల్గింది

భూమ్యాకాశాలు కలుసుకున్నంత ఆశ్చర్యం కల్గింది

ఇది తెలిసిన వెంటనే రాజాతో రాధ పూర్వ ప్రవర్తన గురించి చెపుదామనే అనుకున్నాను. అందుకు నాకు రాజా అవకాశమివ్వలేదు. కలిగించుకుని చెప్పకపోవడం నాది పొరపాటేనేమో! కాదు. నా పొరపాటుకాదు.

రాధ మారిపోయిందనుకున్నాను చాలా మారిపోయిందనుకున్నాను.

ఆ నమ్మకానికి కారణముంది.

రాజాతో స్నేహం చేసిన ఎవరైనా మారిపోతారు. నేనే దానికి దృష్టాంతమైన వాడ్ని.

అంతేకాదు అనేక సంఘటనలు నా నమ్మకాన్ని రుజువు చేసినాయి.

రాధ వ్రాసిన ఎన్నో ప్రేమలేఖలు చదివి వినిపించాడు రాజా

ప్రేమలేఖలు వ్రాయడంలో రాధకు కవిత్వం రాకపోయినా వచ్చుననిపించుకుంది.

రాధ పరిచయం తర్వాత రాజాలో మార్పు కొట్టొచ్చినట్టు కన్పించింది.


ఆవేదనన్నింటినీ అడుక్కు త్రోసేసి బ్రతుకు భారమైపోతోందని నిట్టూర్చడం మానేసి మనస్సుతో సహా ఉల్లాసంగా కన్పించేవాడు.

"ఈరోజు రాధతో సినిమాకు. ఈరోజు షికారుకు" అంటూ రోజూ ఎంతో సరదాగా చెబుతూ

వుండేవాడు.
నేను అసూయపడేవాణ్ణి కాదు.
రాధకు నాకు వున్న పరిచయం వేరు. రాజా రాధకువున్న స్నేహం వేరు.
ప్రవహిస్తున్నా కదలనట్టు కనిపించే నదిలోని నీటివంటిది రాజా మనసు నిశ్చలమైంది.
అతని ప్రేమ సహజమైంది, పవిత్రమైందినుక
ఒకప్పుడు తప్పు చేసినా, రాజా సహచర్యంతర్వాత దిద్దుకున్నదిగా కన్పించేది రాధ.
వారి బంధాన్ని వేరు చేయడానికి నాకు మనస్కరించలేదు.
ఎన్నోసార్లు నన్ను రాధకు పరిచయం చేస్తానన్నాడు రాజా. దాని పరిణామం నాకు తెలుసు. ఏదో సాకు చెప్పి తప్పించుకునేవాణ్ణి.
రాజా నాగూర్చి రాధకు తప్పకుండా చెప్పేవుంటాడు కాని రాధకు నే నెవరో వివరంగా తెలిసివుం అందుకే రాజాతో స్నేహం వృద్ధి చేసుకుంది.
నదులు సముద్రంలో మునిగి ఉప్పనౌతాయి నదీ జలాలకన్నా పవిత్రమైంది రాజా ప్రేమ.
కాలధర్మరీత్యా చప్పబడిపోయింది.
రాజాతో నిజం చెప్పని యీ పాపం నాదేనేమో! రాధ మారిపోయిందనుకొవడంలోని బుద్ధి తక్కువకు నిందించుకున్నాను.
చేతులు కాలినతర్వాత యీ ఆకులు సందర్భ శూన్యమైనవే.
రాజా నాకేం సందేశం ఇచ్చాడు.
ఏమీ ఇవ్వలేదా?
డైరీల పేజీలన్నీ తిరగేశాను.
నాకు వ్రాసింది యింకా చాలా కన్పించింది సగం డైరీ నాకు వ్రాసిందానితోనే నిండిపోయింది.
నామీద ఎంతో భారంవుంచాడు. మానవమాత్రుడికలవి కానంత బాధ్యత నుంచాడు.
రాజా తల్లికోసం నేను చేసేదంతా వ్రాశాడు నా శక్తిని శంకించాను.
అయినా మొండి ధైర్యంతో ముందుకు సాగాలనిపించింది
గడియారం పన్నెండు గంటలు కొట్టింది. దూరంగా కుక్కలు హృదయ విదారకంగా రోదిస్తున్నాయి.
ఈ రెండు నన్ను తట్టి లేపినయ్.
రాజాను చూడాలనిపించింది.
బయటికి రాబోయాను.
కడుపు తిరిగింది. తూలిపడ్డాను.
క్రింద నేదో తళుక్కున మెరిసింది. లైటువేసి చూశాను.
అది శుభలేఖ!
నిండా సువర్ణాక్షరాలు!
చదివాను. రాధ పెళ్ళి! ఇదే సమయంలో జరుగుతూవుంటుంది.
చిత్రం! అది కూడా నా మరో మిత్రుడితోనే! నవ్వాను.
గట్టిగా నవ్వాను. రాధను తలచుకుని పిచ్చివాడిలా నవ్వాను.
కాలం కీడును సూచించింది.
హాస్పిటలుకు పరుగెత్తాను.
అర్ధరాత్రిల పర్మిషన్ కష్టమవుతుందనుకున్నాను. లోనికి చూసేందుకు. కాని కాలేదు.
రాజాను గోనె పట్టాలో చుట్టి స్ట్రెచరుమీద పడేస్తున్నారు ఘోరాన్ని చూచి సహించలేకపోయాను.
“రాజా ...” అరచాను.
అప్పటికే దూరమైపోయాడు రాజా. అతని చావుకు నేనే బాధ్యుణ్ణి అనిపించింది ఆ సమయంలో.
పాదాలు పట్టుకుని క్షమించమని ఏడ్చేందుకు కూడా నాకు మిగలలేదు
“సారీసర్ అయామ్ వెరీసారీ....”
నర్సు నాకు సానుభూతి చూపింది.

* * *

గతం కళ్ళముందు నాట్యం చేసింది.
రాధ మారిపోయి మనిషి అవుతుందన్న ఆశ సడలిపోయింది.
నా రాజాకు నేను అన్యాయమే చేసివుంటాను
రాధ దగ్గరికివెళ్ళి లెంపలు వాయిద్దామనుకున్నాను.
ఇంకెంత మందిని పతనం చేద్దామనుకుంటున్నావ్? అని నిలదీసి అడుగుతామనుకున్నాను. కాని, నాకు సభ్యతవుంది. అందుకే అశక్తుణ్ణి.
ఎప్పుడో అప్పుడు తనకు తానుగానే తెలుసుకుంటుంది. గుణ పాఠం నేర్చుకుంటుంది—అనుకొంటూ రోడ్డుమీదపడ్డాను.
నన్ను చూసిందో లేదో ఆమెకు నేను కనిపించేలాగునే బయటికి వచ్చాను.
టైం చూసుకున్నాను.
కాలం నిలవనూలేదు. నేను స్టేషనుకు వెళ్ళక తప్పనూలేదు.
రైలు ఆలస్యమైతే బావుండుననిపించింది.
ఆలస్యం కాలేదు ఈరోజు సరిగ్గా నిర్ణీతకాలంలో రైలు రావడం రైళ్ళ చరిత్రలో అపూర్వదినంగా కన్పించింది.
రైళ్ళు అంత ఖచ్చితంగా పని చేస్తున్నందుకు కోపమొచ్చింది.
నేను చేయగల్గిందేముంది గనక?
జనం గుంపులు గుంపులుగా రైల్లోనుంచి దిగుతున్నారు.



నేను ఆమెదృశ్యకు వెళితే ప్రయోజనముండదు.

గేటుదగ్గరే నిలబడి ఫొటోలో చూసిన పోలికలుగల వృద్ధురాలికోసం ఎదురు చూస్తున్నాను.

చాలసేపు అలా నిలబడ్డాను నాకు అలాంటి ఆమె ఎవరూ కనిపించలేదు.

ప్లాట్‌ఫారమ్ పలచబడింది.

ఒకవైపున నిరుత్సాహం, మరోవైపున కించి ధైర్యం పొడసూపింది

"బాబూ.. రాజా"

ఎవరో పిలిచారు ఉలిక్కిపడి వెనుదిరిగి చూశాను.

పండండి ముసలావె. ముగ్గుబుట్టలాంటి తలతో బోసినోటితో నవ్వుతో నిలబడి ఉంది.

'నన్ను కాదనుకున్నాను మొదట్లో కాని పరిశీలించి చూశాక నా అనుమానం తీరిపోయింది.

కలా? నిజమా?

నన్నలా సంబోధించిందేమిటి?

నా వైపే చూస్తోంది

రాత్రి గనక సనక వెలుగులో సరిగా కనిపించక నన్నే తన కొడుకు రాజా అనుకుంటోందా?

అలా అనుకోడానికి వీల్లేదు. నాకు రాజాకు పీస మంతైనా పోలికలేదు.

ఆమె నవ్వుతోంది.

నా మనోవేదన అర్థం చేసుకున్న దానిలా ప్రశాంతంగా నవ్వుతోంది

ఆ నవ్వులో ప్రేమ, ఆదరణ, అభిమానం అన్నీ వర్షిస్తున్నాయి.

# మేఘం వర్షించింది

నాకిదంతా యదార్థంగా తోచడంలేదు.

కళ్ళేమైనా . ?

అబ్బే అలాంటి దేమీలేదు.

కళ్ళు జ్యోతులా ప్రకాశిస్తున్నాయి.

ఆ కళ్ళలో ఎంతో ఆప్యాయత, గాఢతమమైన అనురాగం తొణికిస లాడుతున్నాయి.

మాతృప్రేమను వర్షిస్తున్నాయి.

వెన్నెల్లా నవ్వుతోంది.

"అమ్మా నేను.. నేను .."

"నా రాజావి కాదూ..."

ఆశ్చర్యంలేదు ఆమె ముఖంలో. ప్రసన్నత ప్రసరిస్తోంది.

నా మాటలు తడబడ్డాయి.

"నేను నేను...మీరాజా ..రా.."

ఆమె అలానే నవ్వుతోంది.

ఆ నవ్వు వెనకాల ఏం చరిత్ర దాగి వుందో?

"నా రి తండ్రీ! నిన్నుచూస్తుంటే జాలేస్తోంది"

చేతి సంచిలోంచి ఒకఫోటో తీసింది అది నాదే!!

మరో వుత్తరం తీసి రెండూ కలిపి నాచేతుల్లో పెట్టింది.

సుదీర్ఘమైన ఆ వుత్తరం రాజా ఆత్మహత్య చేసుకునే ముందు తల్లికి వ్రాసింది.

తల్లికి ఎంతగానో ఉపదేశించాడు. ఆ వుపదేశం మానుల్ని సయితం మోహింపజేసేదిగా ఉంది.

అనాధత్వంలో చీకట్లో కొట్టు మిట్టాడుతున్న ప్రాణికి వెలుగు చూపించేదిగా ఆశ్రయం కల్పించేదిగా నవజీవనానికి నాంది పల్కేదిగా వుంది ఆ రచన.

తనయుడ్ని అర్థం చేసుకున్న, ఆ మాతృమూర్తి ఓర్చుకున్నదీ అంటే అందులో విశేషం లేకపోలేదు.

నా గురించి ఎంతగానో వ్రాశాడు. 'శేషసాయి కొడుకు' అని ముగించాడు.

నాకు రాజా మానవుడుగా కనిపించలేదు.

తల్లి దేవత కాక మరేమవుతుంది?

నన్ను నేను నమ్మలేకపోయాను. నమ్మకుండానూ వుండలేకపోయాను.

నా మనస్తాపం చల్లారింది ప్రవహించే లావా ద్రవం మంచు గడ్డలైనట్టుంది నా పరిస్థితి.

ఆ తల్లి నా వంక అలానే చూస్తోంది. ప్రేమ పూరితమైన అమృతపు జల్లులు కురిపిస్తోంది.

నా ఆనందానికి అవధులు లేవు.


"అమ్మా నువ్వు సామాన్య'రాలివి కావు. దేవతవమ్మా, దేవతవు"

అంటూ అమ్మ కౌగిట్లో వొదిగిపోయాను.

మేఘం వర్షించింది. మానసోల్లాసాన్నందించింది ●


రిపేరి ఖర్చులు తగ్గవలెనంటె మైకో ఫిల్టర్ ఇన్‌సర్ట్‌లనే తప్పక ఉపయోగించండి

MICO




LICENCE BOSCH

మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్ బెంగళూరు

ASP/MICO/41 TEL

**అధికారము పొందిన మా ప్రతినిధులు** దుర్గా డీసిల్ హౌస్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2 * ఇన్‌డస్ట్రియల్ ఇంజనియర్సు, 325, తంబుచెట్టి వీధి, మదరాసు-1 * నేషనల్ ఆటో అండ్ హార్డ్‌వేర్‌స్టోర్సు, కాశేశ్వరరావురోడ్డు, బకింగ్‌హామ్‌పేట పోస్టు, విజయవాడ *పయనీయర్ ఆటోమొబైల్స్, ట్రంకురోడ్డు, గుంటూరు-1 * ప్రిమియర్ ఏజెన్సీస్, "దుర్గాభవన్" 141 రాష్ట్రపతిరోడ్డు, సికిందరాబాద్ * శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్, పోస్టు బాక్స్ నెం. 42, సుభాష్‌రోడ్డు, కాకినాడ * శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్, శివాలయంవీధి, బందర్‌రోడ్డు, విజయవాడ-2 * శ్రీ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్, బౌదారారోడ్డు, వాల్తేరు రైల్వే స్టేషన్, విశాఖపట్టణము-4.